

# కాళీ పదములు

## పాలపర్తి ఇంద్రాణి

# కాళీ పదములు

**1.**

నల్లని గంగ
గొంతుకలో ఊగే
నాలిక

పంచవటి శిఖలో
రెప్ప వేయని
కన్ను

సుదూర నిశిలో
పరుచుకున్న
కురులు

బేలూరు మఠం
మెట్ల మీద
కూర్చున్న
ఛాయ

దక్షిణేశ్వర్
గర్భగుడి వైపు
చీకటి ముసురులో
ఉండి ఉండి
వినిపించే
గజ్జెల చప్పుడు

కాళి.

## 11.

వనదేవతల
గాఢనిద్ర
పవన దేవుని
వీవనా లేదు
పెద్దపులినెక్కి
వనదుర్గ పహారా
గాండ్రింపులే
జడుపు మంత్రం

భోంచేస్తున్నాడు
అగ్నిదేవుడు
నెగడులో నిక్కిన
అడవి సూరీడు
చేతులు తిప్పుతూ
దివిజులతో
సంభాషిస్తున్నాడు

ఆవలింతల
మూట దించి
కొంగు పరచి తనే
కునుకు తీస్తోంది
నిద్రాదేవి

## 19.

**ము**సలి కట్టెల మీది
మంటల గుబురుల్లోంచి
గంగ వైపుకి పాకే
తెల్లని పొగ పాము.

నీళ్ళల్లో ఊగుతున్న
నిర్జీవ హస్తాన్ని
ఒడ్డుకి లాగే
అఘోరా డేగ.

అట్టలు కట్టిన జుట్టుముడి
మడిచిన కాళ్ళు
ముడిచిన వేళ్ళు
మూసిన కళ్ళు
సాధువు పిసినికాయ.

పురాతన ధ్వనులేవో
ముక్కున కరుచుకుని
గంగ మీదుగా
పడవల పైకెగిరి
కాశీ ఇరుకువీధుల్లో
రెక్కలార్చే
గాలి వాయసం.

తడి పాదాలను మోస్తున్న
మూగ బండలను తట్టి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Kali+Padamulu**

* * *